# బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో – 2023

తెలంగాణ ఏర్పడ్డనాడు అలుముకున్న పరిస్థితులను క్షుణ్ణంగా అర్ధంచేసుకున్న తర్వాత గొప్ప అధ్యయనం చేసిన తర్వాత మంచి పాలసీలు రూపొందించుకున్నం.

వెనుకబడేయబడ్డ తెలంగాణ బాగుపడాలంటే సంపద పెంచాలె – ప్రజలకు పంచాలె అని నిర్ణయించుకున్నం. బడ్జెట్ ను దాదాపు 3 లక్షల కోట్లకు తీసుకపోయినం. జీఎస్డీపీ రెండున్నర రెట్లు పెంచినం. తలసరి ఆదాయం పెంచినం. సంక్షేమానికి – అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చినం. సంక్షేమంలోనూ, క్యాపిటల్ వ్యయంలోనూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది.

- బెస్ట్ ఎకనమిక్ పాలసీ
- బెస్ట్ పవర్ పాలసీ
- బెస్ట్ డ్రింకింగ్ వాటర్ పాలసీ
- బెస్ట్ ఇరిగేషన్ పాలసీ
- బెస్ట్ అగ్రికల్చర్ పాలసీ
- బెస్ట్ దళిత్ పాలసీ
- బెస్ట్ వెల్ఫేర్ పాలసీ
- బెస్ట్ ఎడ్యుకేషన్ పాలసీ
- బెస్ట్ హెల్త్ పాలసీ
- బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీ
- బెస్ట్ హౌసింగ్ పాలసీ

విజయవంతంగా అమలవుతున్న ఈ పాలసీలన్నీ యథావిధిగా కొనసాగిస్తం. కాలానుగుణంగా ఉద్దీపనలిస్తూ, ఉన్నతీకరించుకుంటం.

ఈరోజు బీఆర్ఎస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కొన్ని కొత్త హామీలు ప్రకటిస్తున్నం.

## అందరికీ సన్నబియ్యం :

- తెలంగాణ రాంగనే రాష్ట్రంలో ఏ పేద కుటుంబం కూడా ఆకలితో అలమటించవద్దని రేషన్ బియ్యం కోటాను  పెంచుకున్నం. పేదలు సంతోషపడ్డరు.
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తామని హామీ ఇస్తున్నాం.

## కేసీఆర్ బీమా – ప్రతి ఇంటికి ధీమా :

- రాష్ట్రంలో తెల్లకార్డు కలిగిఉన్న ప్రతి పేద ఇంటికి రైతుబీమా తరహాలోనే ఎల్ఐసీ ద్వారా 5 లక్షల రూపాయల జీవితబీమా కల్పిస్తాం.
- వందశాతం ప్రీమియం ప్రభుత్వం ద్వారానే చెల్లిస్తాం.
- తద్వారా పేదలకు ఎనలేని మేలు చేయడంతోపాటు ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్ఐసీ బలోపేతానికి దోహదపడతాం.

## ఆసరా పెన్షన్ల పెంపు :

- విధివంచితులైన అన్నార్తులను, దీనార్తులను, అసహాయులను ఆదుకోవడం సామాజిక బాధ్యత.
- అమెరికా, బ్రిటన్ వంటి అగ్ర దేశాల్లోనూ సోషల్ సెక్యూరిటీ పెన్షన్లు ఇస్తరు.
- భారతదేశంలో పేదలకిచ్చే పెన్షన్లు ఒక జోక్ లాగా ఉండె. ఎడమ చేత్తోటి విదిలించినట్లు నామమాత్రంగ 20 – 70 రూపాయలు ఇచ్చేది. గరిష్టంగా  200 ఇచ్చిన్రు.
- అవి కూటికి రాకపోవు, గుడ్డకు రాకపోవు.
- పేదల పట్ల గౌరవంతో పించన్లను వేల రూపాయలకు తీసుకపోయింది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

- ఇవాళ నేను రాష్ట్రంలోని ఆసరా పెన్షన్ల లబ్ధిదారులందరికీ ఒక తీపికబురు చెబుతున్నా...
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం.
- ఆసరా పెన్షన్లను ఐదేండ్లలో 5 వేల రూపాయలకు తీసుకపోతమని హామీ ఇస్తున్నా.
- ఇపుడు మనం ఇచ్చుకుంటన్నది– 2,016 రూపాయలు
- మొదటి సంవత్సరం వెయ్యి పెంచుతం – అంటే 3,016 రూపాయలకు పెంచుకుంటం.
- ఐదు సంవత్సరాలల్ల 5 వేల రూపాయలకు పెంచుతమని హామీ ఇస్తున్న.
- దివ్యాంగుల పెన్షన్ ఈ మధ్యనే 4,016 రూపాయలకు పెంచినం.

- రాబోయే ఐదేళ్లల్ల 6,016 రూపాయలకు పెంచుతమని హామీ ఇస్తున్నాం.
- దీనివల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద భారం ఒకేసారి పడదు. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత, బాధ్యతతోని మా ఎన్నికల మేనిఫెస్టోలో ఈ హామీలిస్తున్నాం.

## రైతుబంధు సాయం పెంపు :

- దేశంల రైతులకు పంట పెట్టుబడికి ప్రభుత్వం సాయం చేయాలనే ఆలోచన ఎవ్వరు చేయలేదు.
- రైతుబంధు సృష్టికర్తనే బీఆర్ఎస్
- ఈ పథకం ఎన్నికల వాగ్దానం కాదు — మ్యానిఫెస్టోలో పెట్టింది కాదు.

- రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేసి, వ్యవసాయాన్ని స్థిరీకరించాలెనని ఆలోచించి, నిబద్ధతతో, నిజాయితీతో రైతుబంధు పథకం తెచ్చినం.
- కనుక, పెట్టింది మేమే – పెంచేది మేమే
- ఇప్పుడు రైతుబంధు కింద ఇస్తున్న పంట పెట్టుబడి సాయం – ఎకరానికి ఏటా 10,000 రూపాయలు
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే రైతుబంధు సాయాన్ని మొదటి సంవత్సరం ఎకరానికి ఏటా 12,000 రూపాయలకు పెంచుతుందని హామీ ఇస్తున్న.
- వచ్చే ఐదేండ్లలో రైతుబంధు సహాయాన్ని క్రమంగా పెంచుతూ.. గరిష్ఠంగా ఎకరానికి ఏటా 15,000 రూపాయలకు పెంచుతం అని హామీ ఇస్తున్నాం.
- ధాన్యం కొనుగోలు పాలసీని యధావిధిగా కొనసాగిస్తాం.

## అర్హులైన మహిళలకు నెలకు 3 వేల భృతి :

- బీఆర్ఎస్ మొదటినుంచీ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసింది.
- చాలా పథకాల ప్రయోజనాలు మహిళల పేర్లమీదనే అందిస్తున్నది.
- ఇవాళ మానవీయమైన మరో మంచి పథకాన్ని హామీ ఇస్తున్నాం.
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ ప్రతినెలా 3,000 రూపాయల జీవన భృతిని అందిస్తుందని హామీ ఇస్తున్నాం.

## 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం :

- కేంద్రంలో ఉన్న బీజేపీ గ్యాస్ సిలిండర్ ధరలను విపరీతంగా పెంచి, సామాన్యుల మీద మోయలేని భారం వేస్తున్నది.
- ఈ భారం తప్పించాలని మహిళల నుంచి పెద్ద ఎత్తున వినతులు రావడంతో బీఆర్ఎస్ మానవీయ కోణంతో మరో హామీని ప్రకటిస్తున్నది.
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండరును అందిస్తుందని, మిగతా భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇస్తున్నాం.

## ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి 15 లక్షలకు పెంపు :

- బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నది.
- బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అత్యధికశాతం ప్రజలకు మునుపటికన్నా ఎక్కువ స్థాయిలో మెరుగైన ఆరోగ్య సేవలందిస్తున్నది.
- ఇపుడు ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి 5 లక్షలుగా ఉంది. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఈ పరిమితిని 15 లక్షలకు పెంచుతుందని హామీ ఇస్తున్నాం.

## పేదలకు ఇండ్ల స్థలాలు :

- రాష్ట్రంలో ఇంటి జాగ లేని నిరుపేదలకు బీఆర్ఎస్ ఇండ్ల స్థలాలు సమకూరుస్తుందని హామీ ఇస్తున్నాం.
- ప్రస్తుతం అమలవుతున్న హౌసింగ్ పాలసీ చక్కగా ఉంది కనుక దాన్ని అలాగే కొనసాగిస్తాం.

## అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూళ్లు :

- తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యకు పెద్దపీట వేస్తున్నది. ఈ విధానం సత్ఫలితాలను సాధిస్తున్నది.
- రాబోయే రోజుల్లో మరిన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలను నూతనంగా ఏర్పాటు చేస్తాం.
- అగ్రవర్ణ పేదల కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తాం.

## మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు :

- రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సమాఖ్యలన్నింటికీ సొంత భవనాలు నిర్మించి ఇస్తామని హామీ ఇస్తున్నాం.

## ఉద్యోగుల సీ.పీ.ఎస్.పై అధ్యయన కమిటీ :

- సీపీఎస్ పరిధిలోని ఉద్యోగులు తమకు పూర్వమున్న పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కోరుతున్నారు. దీనిపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీని నియమిస్తాం - నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటాం.

- అనాథలైన పిల్లల కోసం ప్రత్యేక పాలసీ

- ASSIGNED LANDS WILL BE FREE FROM HOLD

- MINORITY WELFARE WILL BE INCREASED